# వైయస్సార్‌తో...

## ఉండవల్లి అరుణ కుమార్

కొన్ని సంఘటనలు, అనుభవాలు, జ్ఞాపకాలు

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | రచయితనయ్యాను | 9 |
| 2. | మంచి పేరు | 13 |
| 3. | నా ఫేస్ | 16 |
| 4. | బాలరాజు | 18 |
| 5. | పాదయాత్ర | 20 |
| 6. | డిసిప్లీన్ | 23 |
| 7. | మొండితనం నుంచి సామరస్యంలోకి | 27 |
| 8. | ట్రాన్స్‌లేట్ – ఇంట్రప్రెట్ | 29 |
| 9. | అంబేద్కర్ వివాదం | 31 |
| 10. | నిమ్స్ | 36 |
| 11. | పి.వి. కుటుంబానికి అపాయింట్‌మెంటు | 38 |
| 12. | మార్గదర్శి | 40 |
| 13. | రఘురాం సిమెంట్స్ | 44 |
| 14. | వైఎస్ ఎక్స్‌పీరియన్స్ | 50 |
| 15. | నమ్మకం | 56 |

| | | |
|---|---|---|
| 16. | అణు ఒప్పందం | 59 |
| 17. | ABNతో వార్ | 63 |
| 18. | అసమ్మతి | 66 |
| 19. | వైఎస్ బలమూ, బలహీనతా | 70 |
| 20. | శాంతి | 73 |
| 21. | అవినీతి? | 76 |
| 22. | లాండ్ సీలింగ్ | 81 |
| 23. | వైఎస్ ఎంకరేజ్‌మెంటు | 85 |
| 24. | 2009 ఎన్నికల్లో గెలుపు | 88 |
| 25. | కరణ్‌థాపర్ ఇంటర్వ్యూ | 96 |
| 26. | ఇందిరమ్మ | 98 |
| 27. | వ్యవసాయం vs పరిశ్రమలు | 103 |
| 28. | ఎజి ఐడియా | 107 |
| 29. | అభయహస్తం రాజేంద్రనగర్ | 111 |
| 30. | కె.వి.పి. కుమారుడి పెళ్లి | 115 |
| 31. | చివరి మీటింగు | 117 |
| | అనుబంధాలు | 119 |

# 1. రచయితనయ్యాను

1984 పార్లమెంట్ ఎన్నికలు, ప్రచారంలో భాగంగా ప్రధాని రాజీవ్‌గాంధీ రాజమండ్రి చేరుకున్నారు. ప్రధాని ఉపన్యాసాన్ని అప్పటి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర రెడ్డి గారే అనువదిస్తున్నారు. రాజమండ్రిలో ప్రధాని నైట్‌హాల్ట్. ఆ రాత్రి వైఎస్‌ని కలిసి రేపటి రాజమండ్రి మీటింగ్‌లో ప్రధాని ఉపన్యాసాన్ని అనువదించే అవకాశమిప్పించమని కోరాను. 1982 లో రాజీవ్‌గాంధీ తూర్పు గోదావరిజిల్లా ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు కోరుకొండ, కొవ్వూరు మీటింగ్‌లు నేను అనువదించాను. అప్పటికి రాజీవ్‌గాంధీ ఎ.ఐ.సి.సి జనరల్ సెక్రటరీ మాత్రమే. ఎన్టీఆర్ గాలిలో జరిగిన ఆ ఎన్నికల్లో రాజీవ్‌గాంధీ మీటింగ్‌లకి స్పందన కూడా అంతంత మాత్రం. ఆయన ఎక్కడ మాట్లాడితే అక్కడ ఎవరో ఒకరి చేత 'ట్రాన్స్‌లేట్' చేయించారు. ఆ విషయం వై.ఎస్‌కు చెప్పాను. రాజీవ్ నిన్ను గుర్తు పడతారా అని అడిగారు. అవకాశం లేదని చెప్పాను. కష్టం అరుణ్... ఇప్పుడు ఆయన ప్రధానమంత్రి. ఎవరో ట్రాన్స్‌లేట్ చేస్తారని ఒప్పించటం కష్టం. ఏనీవే రేపు ఉదయం మీటింగ్ దగ్గర కనబడేలా నిలబడు, ట్రై చేద్దాం అన్నారు. నా మనస్సు బాధపెట్టలేక ఆ మాట అన్నారే గానీ, రేపు ట్రాన్స్‌లేషన్ అవకాశం అసాధ్యమని డిసైడ్ అయిపోయాను.

మర్నాటి ఉదయం మొదటి మీటింగ్ భీమవరం. రాజీవ్‌తో వైయస్ 6 గంటలకే హెలికాప్టర్లో భీమవరం వెళ్ళి మీటింగ్ ముగించుకుని 8 గంటలకి రాజమండ్రి చేరుకున్నారు. మీటింగ్ పక్కనున్న వి.ఐ.పిల కోసం వేసిన షామియానాలో నేనూ కూర్చున్నాను. నేరుగా రాజీవ్‌గాంధీ వైయస్సూ ముఖ్యుల్ని కలుస్తూ కరచాలనం చేస్తూ ముందుకెళ్తున్నారు. వెనకవరసలో నిలబడివున్న నన్ను చూస్తూనే వైయస్, రాజీవ్ సెక్యూరిటీ ఆఫీసర్‌కి నన్ను చూపించారు. ఏం జరుగుతోందో అర్థమయ్యేలోపల నేను ప్రధాని వేదిక మీద ఉన్నాను. భీమవరం మీటింగ్‌లోనే వైయస్ రాజీవ్‌తో మాట్లాడారని, తన గొంతు పోయిన కారణంగా నెక్ట్స మీటింగ్‌లో ట్రాన్స్‌లేటర్‌ను మార్చటానికి పర్మిషన్ తీసుకున్నారని నాకు ఆ తర్వాత తెలిసింది. ఆ రోజు ప్రారంభమైన నా